నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
07 ఆగస్టు 2025

ఢిల్లీలో జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి వేడుకలు

ఘన నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

జిన్నారం ఆగస్టు 6 (నినాదం): బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీ తుగ్లక్ రోడ్ లోని సీఎం అధికారిక నివాసంలో ఆ మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,రాజేష్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంఎల్సీ మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ముఖ్యనేతలతో కలసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు, ఆ మహనీయులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

ప్రభుత్వ ఆసుపత్రికి స్థలం కేటాయించాలి

సిపిఎం పార్టీ జంగంమెట్ డివిజన్ కార్యదర్శి కృష్ణా నాయక్

మహేశ్వరం, ఆగస్టు 6 (నినాదం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని బండ్లగూడ ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. బండ్లగూడ మండలం జంగం మెట్ డివిజన్లో (అర్బన్ ప్రైమరీ హాస్పిటల్) యుపిఎస్సి ఆసుపత్రి సొంత భవనం లేక కిరాయి భవనాల్లో యుపిఎస్సి ఆసుపత్రి ఉంటుంది కొన్ని సందర్భాల్లో ప్రజలు యూపీఎస్సీ ఎక్కడ ఉందో వెతుక్కోవాల్సిన పరిస్థితి ఇప్పటికే మూడు చోట్ల మారడం జరిగింది ఈ విషయాన్ని బండ్లగూడ ఎమ్మార్వో డిస్ట్రిక్ట్ తీసుకెళ్లి ప్రభుత్వ ఖాళీ ఉన్న స్థలాల్లో వెంటనే యూపీఎస్సీ హాస్పిటల్ నిర్మాణానికి కేటాయించాలని సిపిఎం పార్టీగా ప్రజల పక్షాన కోరుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ వారు కూడా స్థానికులంగా స్పందించడం జరిగింది ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రికి తమ నుంచి సాయ సహకారాలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నరేందర్ మహేష్ భరత్ రాజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది జన్మదినం, జయశంకర్ జయంతి

నర్సంపేట, ఆగస్టు 6(నినాదం): మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదినం, జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా గ్రీన్ స్టార్ హాస్పిటల్‌లో బుధవారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయిడి రవీందర్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గాన్ని వందల కోట్ల నిధులతో పెద్ది అభివృద్ధి చేసి చూపించాడన్నారు. విద్య, వైద్యం, సాగు ,తాగు నీటి రంగాలతో పాటు, రోడ్లతో రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు నర్సంపేట పట్టణంలోని మౌలిక వసతుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిని చేసి చూపించారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు, నాయకులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రీన్ స్టార్ హాస్పిటల్ నందు యువకులు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్ బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు, పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు, కార్యదర్శి, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి పట్టణ పార్టీ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ బాధ్యులు, అన్ని వార్డుల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మున్సిపల్ చట్టాలను అతిక్రమిస్తే చర్యలు

జెఎంసి కమిషనర్ వసంత హెచ్చరిక

జవహర్ నగర్ ఆగస్టు 6 (నినాదం న్యూస్): కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ చట్టాలను అతిక్రమిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత హెచ్చరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ కెఎన్ఆర్ కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి కల్వర్టు దగ్గర వాటర్ పోకుండా మట్టిని అడ్డుగా వేయగా స్పందించిన కమిషనర్ వసంత ఆదేశాల మేరకు శానిటేషన్ విభాగం వారు జట్టింగ్ మిషన్, జెసిబిల ద్వారా కల్వర్టుకు అడ్డుగా ఉన్న మట్టిని, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇకపై ఎవరైనా కల్వర్టులో మట్టి వేసినచో వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని, విధులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. వాన నీరు బయటకు వెళ్లేందుకు ప్రధాన రహదారులకు ముఖ్య కల్వర్టులు నిర్మించామని వాన నీరు సాఫీగా వెళ్లేందుకు అవి మార్గాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్ ,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఇలా.. ప్రయాణం సాగేదెలా.?

నిత్యనరకం అనుభవిస్తున్న ప్రయాణికులు

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

జిన్నారం ఆగస్టు 6 (నినాదం): కొన్ని రహదారుల్లో ప్రయాణం సాగడం గఘనంగా మారుతుంది. అందులో వర్షాకాలం మరీ దారుణంగా ఉంటుంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికార ఘనం ప్రేక్షక పాత్ర వహించడం చూస్తున్న ప్రజలు అధికారుల తీరుపై ఈసడించుకుంటున్నారు. కృష్ణారెడ్డి పేట నుండి జిన్నారం వెళ్లే రహదారి కొన్ని గ్రామాలను కలుపుతూ సాగుతుంది. అయితే ఇటు జిన్నారం నుండి కిష్టారెడ్డిపేట కు, అదే సమయంలో కిష్టారెడ్డిపేట నుండి జిన్నారం, బొంతపల్లి పారిశ్రామిక వాడకు కార్మికులు, అదేవిధంగా విద్యార్థులు, సాధారణ ప్రయాణికులు నిత్యం వందల్లో ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తుంటారు. అయితే చినుకు పడిందా ఈ రహదారి పై ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ ప్రమాదం పొంచి ఉందో పసిగట్టడం అసంభవం. అయితే ఈ రోడ్డుపై గుంతల గురించి అవగాహన లేని కొందరు, విధులకు హాజర అవ్వాలన్న హడావిడిలో మరికొందరు, ఈ రహదారి గుండా వెళ్లే సాధారణ ప్రయాణికులు గుంతుల్లో పడి ప్రమాదాలకు గురౌతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికార ఘనం ఈ రహదారి దుస్థితిపై దృష్టి సారించేందుకు ససేమిరా అంటున్నారు. అయితే ఈ రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను తాత్కాలికంగా పూడ్చి ప్రమాదాలను నివారించవచ్చు. కానీ ఈ చిన్న పాటి నిర్ణయంతో ప్రమాదాలను నిర్మూలించాలనే కనీస అవగాహన లేకుండా అధికారుల వ్యవహరించడం ఏందని ఈ రహదారి గుండా నిత్యం ప్రయాణాలు సాగించే ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు అంతేకాకుండా ఈ రహదారి గుండా ఉన్న గ్రామాల ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రహదారి మరమ్మత్తుల కోసం వీలైనంత తొందరగా స్పందించాలని కోరుకుంటున్నారు.

తరచూ ప్రమాదాలు సహజమే

కాగా కృష్ణారెడ్డి పేట నుండి జిన్నారం వెళ్లే రహదారిలో ప్రమాదాలు సహజంగా మారాయి. ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసే అధికారులు అనంతరం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అయితే ఈ రహదారి గుండా ప్రయాణాలు అధికంగా సాగుతూ ఉండడం వల్లా ఈ రహదారినీ విస్తరించాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రత్యేక అధికారుల పాలన సాగుతూ ఉండడంతో ప్రజాప్రతినిధులు తమకు ఎందుకులే అనే వ్యవహార శైలి వల్లా సైతం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసే కన్నా ప్రమాదం జరగకుండా రోడ్డుపై గుంతలు పూడ్చి, లేదా రోడ్డు విస్తరణ గురించి ప్రణాళికలు రచించి నష్టనివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానికులు, ప్రయాణికులు, విద్యార్థులు, అభిప్రాయం వ్యక్తం చేశారు.

తెలంగాణ సాధనకు ప్రొ. జయశంకర్ జీవితం అంకితం

- ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 6 (నినాదం) : తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాలపట్ల, అసమానతలపట్ల తీవ్రంగా పోరాటం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టి ఉద్యమానికి ఊపిరి పోశారని కలెక్టర్ కొనియాడారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశాడన్నారు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారని, వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని నూరిపోశారని అయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, బి.సి.వెల్ఫేర్ అధికారి కేషురాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం

జెఎంసి కమిషనర్ ఎన్.వసంత

జవహర్ నగర్ ఆగస్టు 6 (నినాదం): తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత హాజరై జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఢిల్లీ నుండి గల్లీ దాకా ఢిల్లీ నుండి అమెరికా దాకా వ్యాప్తి చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనని విద్యార్థి దశ నుంచి తెలంగాణ లో జరుగుతున్న అన్యాయాల పట్ల అసమాన తల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన గొప్ప యోధుడని విశాలాంధ్ర ప్రతిపాదన వ్యతిరేకిస్తూ మొదటి ఎస్ఆర్సి కమిషన్ ముందు హాజరై తెలంగాణ వానిని బలంగా వినిపించిన గొప్ప మేధావి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారేనని ఆమె తెలిపారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతోనే పోరాటస్ఫూర్తిని పొందిందని అంతర్జాతీయ వేదికల మీద విశ్వవిద్యాల పరిశోధన సంస్థలలో సభలల లో సమావేశాల లో తెలంగాణ వాదాన్ని వినిపించిన గొప్ప పోరాట యోధుడు, దీశాలి విద్యార్థి ఆత్మహత్యలను చూసి చలించిపోయిన గొప్ప మేధావి అని, దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల పడే బాధను చూసి కంటనీరు పెట్టిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించుకోవడం ముదాబాహమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి మున్సిపల్ మేనేజర్ నాగేష్ బాబు ఆర్వో వెంకటేశం జూనియర్ అసిస్టెంట్లు జూనియర్ అకౌంటెంట్లు వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మనీయులు ప్రొ.జయశంకర్

చేవెళ్లలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

చేవెళ్ల ఆగస్టు 06(నినాదం): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన వేడుకలను చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు హాజరయ్యారు. జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని వివిధ పార్టీల నేతలు కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషి, ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరవలేరని, ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని తెలిపారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సేవలు వెలకట్టలేని, ఆయన అందరి హృదయాలలో సిర్థస్థాయిగా నిలిచిపోయినట్లు చెప్పారు. జయశంకర్ ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు భవిష్యత తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని చెప్పారు. దురదృష్టవశాత్తు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని చూడకుండానే ఆయన మన మధ్య లేకుండా పోవడం బాధకరమన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి వ్యాప్తి చేయడంలో కఠోర శ్రమ చేసిన ప్రొఫెసర్ జయశంకర్ పేరు చరిత్రపుటలో శాశ్వతంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు అత్తిల్లి అనంతరెడ్డి, క్రిష్ణమోహన్, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు అవుసుల శ్రీనివాస చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.శంభు లింగాచారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడు వి. ఆనంద్ చారి, సీనియర్ జర్నలిస్ట్ వడ్ల శ్రీనివాస చారి, విశ్వకర్మ సంఘం సీనియర్ నాయకులు లింగాచారి, మోనాచారి, మాణిక్యచారి, యాదగరిచారి, రామయ్య చారి, విశ్వకర్మ కమిటీ సభ్యులు శేఖర్‌చారి, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

నాచారం, ఆగస్టు 6 (నినాదం న్యూస్) : చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ హనుమాన్ కాలనీ, నాగార్జున నగర్ కాలనీ, ఇంద్రా నగర్, మధురా నగర్, మారుతీ నగర్, బిఎన్ రెడ్డి నగర్, లోక మాత కాలనీ, డి సీ కాలనీ, మధుసూదన్ రెడ్డి కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, అంబేద్కర్ నగర్, చక్రిపురం, శివసాయి నగర్ పలు కాలనీ లో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని అలాగే కొన్ని కాలనిల్లో శానిటేషన్ సిబ్బంది కొరత ఉందని వాటిని వెంటనే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ని కలిసి వినతి పత్రాన్ని అందించిన కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.

మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు

అల్వాల్, ఆగస్టు 6 (నినాదం న్యూస్): అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో డిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఈ రఘు, డాక్టర్ రజిని, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళి

అల్వాల్, ఆగస్టు 6 (నినాదం న్యూస్): అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జైహింద్ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి లడ్డు. రాపర్తి చంద్రశేఖర్, శోభన్ బాబు, సతీష్, డోలి సుధీర్ ,సాజిద్ ,అనిల్ రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన

నాయకులకు ఘన సన్మానం

మహేశ్వరం, ఆగస్టు 6 (నినాదం న్యూస్): మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యం లో మానసిక వికలాంగులకు నూతనంగా నిర్మించతలపెట్టిన ఆశ్రమాన్ని సందర్శించి అనాథ ఆశ్రమానికి బోర్ ఏర్పాటు చెయ్యటం కోసం తమవంతు సహాయంగా వికారాబాద్ కు చెందినా చింతల శేఖర్ గుప్తా,మద్ది ప్రభాకర్ రెడ్డి,శెట్టి రాజు,శివ ప్రసాద్,సత్యనారాయణ, వెంకటేష్,వీరేశం,రాపాక నరేష్,శ్రీను,గూడెం ప్రశాంత్,పాండు గార్లు లక్ష రూపాయలను అందించి గొప్ప సహృదయాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు.గిరి మాట్లాడుతూ... అడిగిన వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మానసిక వికలాంగులకు నిర్మించనున్న నూతన ఆశ్రమ నిర్మాణంలో ప్రతిఒక్కరు తమవంతుగా తోచిన సహాయం అందించాలని కోరారు.

కామ్రేడ్ అయోధ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం): ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి అయోధ్య నేడు ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని వారి మృతికి సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఎలాంటి రాజకీయ కల్మషం లేకుండా,నిక్కచ్చిగా,పార్టీ పై ఎనలేని ప్రేమను కలిగి నిత్యం పార్టీ,ప్రజల కష్టాలను తీర్చడానికి కుటుంబం కన్నా సమాజ శ్రేయ్యాసే మిన్నగా భావించి నిరంతరం ప్రజలతో కలిసి పోరాటాలు చేసేవారని తెలిపారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే లోటు కాకుండా పార్టీకి,ప్రజలకు, ప్రజా ఉద్య మాలకు తీరని లోటని అన్నారు. వారికీ జిల్లా సమితి తరపున జోహార్లు అర్పిస్తు,వారి కుటుంబానికి సానుభూతుని తెలియచేస్తున్నామ్మని వివరించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
7 ఆగస్టు 2025

బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం

పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి

సుల్తానాబాద్, ఆగస్టు 06(నినాదం): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పెద్ద పల్లి పర్యటన విజయవంతం చేసిన బిజెపి శ్రేణు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని జి ల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. జిల్లా అ ధ్యక్షుని ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లిలో జరిగిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రా వు ముఖ్య అతిథిగా బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్న పెద్దపల్లి జిల్లా బిజెపి కార్యకర్తల సమ్మేళ న కార్యక్రమము విజయంతంచేసిన బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, బిజెపి నాయకులకు, కా ర్యకర్తలకు,మహిళా సోదరీమణులకు, ప్రతి ఒక్క రికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రానున్న స్థాని క సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో విజయం సాధిస్తారని ధీమా వ్య క్తం చేశారు. అలాగే వివిధ పార్టీల నుండి బిజెపి లోకి రావడానికి నాయకులు సిద్ధముగా ఉన్నార ని ఆయన సంతోషం వ్యక్తం చేశా రు.

తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ..

సుల్తానాబాద్, ఆగస్టు 06(నినాదం): తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని సు ల్తానాబాద్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమ లరావు అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు సూచించారు. బుధవారం సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లిలోలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో త ల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ శ్రేణులుమిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు సహకారంతో స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర,గాజులు , పసుపు, కుంకు మలతో పాటు పండ్లను అంద జే శారు.ఈ కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, తోపాటు 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబ మూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కో దూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, అంగన్వాడి సూపర్ వైజర్ స్వరూప రాణి, టీచర్ జూపల్లి శోభ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి,కారోబార్ రమేష్,పంచాయ తీ కార్యదర్శి శ్రీధర్ లతోపాటు బాలింతలు పాల్గొ న్నారు.

బిచ్చాల్ - దౌల్తాబాద్ మధ్య బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్

కొడంగల్, ఆగస్టు 05 (నినాదం): దౌల్తాబాద్ మండలంలోని బిచ్చాల్-దౌల్తాబాద్ మధ్య బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అనిల్ మాట్లాడుతూ బిచ్చల్,తిమ్మాయిపల్లి,గుండాల గ్రామాలకు చెందిన దాదాపు 80 మందికి పైగా విద్యార్థులు ప్రతిరోజు చదువుకో వడానికి పాఠశాలకు కళాశాలలకు వెళ్తుంటారు అదేవిధంగా కోస్గిలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు పాలిటెక్నిక్ తమ ఇంటి నుండి వెళ్లి విద్యను అభ్యసించడానికి బస్సు లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విద్యకు దూరమవుతున్నారు గతంలో బిచ్చల్ తిమేపల్లి,గుండాల గ్రామాల మధ్య బస్సు సౌకర్యం ఉండేది కానీ రోడ్డు సరిగ్గా లేదని నేపంతో కొంతకాలం క్రితం ఆ గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు దీనివల్ల విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి డిపో మేనేజర్ గారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించడం లేదు కాబట్టి ఎస్ఎఫ్ఐ గా మేము డిమాండ్ చేసేది ఏందంటే బస్సు సౌకర్యాన్ని కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకుంటే బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న 80 మందికి పైగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో బస్సు డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

మహేశ్వరం, ఆగస్టు 6 (నినాదం న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభ ఆగస్టు 19 నుంచి 22 మహాసభ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గోడ పత్రికను సిపిఐమండల కార్యదర్శి పి దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర మహాసభలలో ప్రజలు,కార్మికుల సమస్యలు రాష్ట్ర అభివృద్ధి కోసం జరగవలసిన కార్యక్రమాలు, భవిష్యత్ పోరాటాలు అనేక విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి మహాసభ ఒక వేదికగా జరుగుతూ ఉంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య , మండల సహాయ కార్యదర్శి బ్రాహ్మచారి, మహేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి ఆర్. రమేష్, కందుకూరు మండల సహాయ కార్యదర్శి రామచంద్రయ్య, పులిమక్త గ్రామ కార్యదర్శి చంద్రయ్య ఇతరులు పాల్గొన్నారు.

సారుకు జోహార్లు

కోడంగల్ ఆగష్టు05 (నినాదం): తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ"జయశంకర్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయశంకర్ ఆశయాలను, సిద్ధాంతాన్ని స్మరించు కున్నారు.ఆయన కలలు గన్న ఆశయ సాధనే నేటి ప్రత్యేక తెలంగాణ అని గుర్తు చేసుకున్నారు. ఏర్పడిన తెలంగాణ ప్రగతిపథంలో కొనసాగాలంటే రాష్ట్రంలోని ప్రతి పౌరుడు తన భాద్యతగా అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతూ, వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ పరిధిలో సజావుగా దుకాణాల వేలంపాట

మిగిలిన దుకాణాలకు త్వరలో వేలం పాట: కమిషనర్.

జవహర్ నగర్ ఆగస్టు 6 (నినాదం): జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని వికలాంగుల కాలనీలో ఉన్న టు బిహెచ్ కె దగ్గర గల దుకాణా లకుబుధవారం వేలం పాట నిర్వహించారు. మొత్తం 40 దుకాణా లకు గాను, 34 మంది వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంలో 24 దుకాణాలను వ్యాపారులు దక్కించుకున్నారు. మొత్తం 40 దుకాణా లలో, 24 దుకాణాలు విజయవంతంగా వేలం వేయబడ్డాయి. మిగి లిన 16 దుకాణాలకు వేలం పాటను త్వరలో మళ్ళీ నిర్వహించనున్న ట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్. వసంత, మేనేజర్ నగేష్ బాబు, ఆర్.ఓ. వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు.ఈ వేలం పాట ద్వారా స్థానిక వ్యాపారులకు మంచి అవకాశం లభించిందని, త్వరలో మిగిలిన దుకాణాలకు కూడా వేలం పూర్తి చేసి అందరికీ అందు బాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ మహా ధర్నా

సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఇండియా బ్లాక్ ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలు, నాయకులు, నీలం మధు ముదిరాజ్

జిన్నారం ఆగస్టు 6 (నినాదం): బీసీ రిజర్వేషన్లను 42% శాతానికి పెంచుతూ ఆ బిల్లు కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును పార్లమెంటు కు పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించే విషయంలో అలసత్వం చూపడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. బీసీ రిజర్వేషన్ లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే వరకు పోరాటం కొనసా గుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ : కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ అని చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం చందానగర్ హుడా కాలనీలో విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాం తకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రోఫేసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారని, ఆయన సేవలను స్మరించుకు న్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడని కొనియాడా రు.1952 నాటి నాన్-ముల్కీ ఉద్యమం నుంచి ఆయన తెలంగాణ కోసం పోరాడుతూనే ఉన్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను మేధోపరంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా విశ్లేషించి,ప్రజలకు, విద్యా ర్థులకు ఆ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.

సెంటినరీకాలనీలో ఘనంగా ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు

మంథని ఆగస్టు 6 (నినాదం) : రామగిరి మండలం కేంద్రంలోని సెంటినరీకాలనీ అమరవీరుల స్తూపం వద్ద ప్రొ. జయశంకర్ 91వ జయంతి వేడుకలు బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ ఎంపీటీసీలు ధర్మల రాజసంపత్, మేడగొని రాజన్న, మద్దెల ఓదెలు, వేగోలపు భానుగౌడ్, రొడ్డ శ్రీనివాస్, నాయకులు చెల్కల జవహర్, బుద్ధె ఉదయ్, శ్రీనివాస్ రెడ్డి వేగోలపు మల్లయ్య, దామెర శ్రీనివాస్, ఆసం తిరుపతి, బత్తిని ప్రశాంత్, గిటుకు శ్రీనివాస్, మాచిడి సమ్మయ్య, బండి శ్యామ్, పూర్ణచందర్, గంధం మల్లేష్, ఆసం రాము, బొంకూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యూబాకు అండగా నిలబడదాం...

క్యూబా సంఘీభావ పత్రాలు ఆవిష్కరణ....

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ...

సుల్తానాబాద్, ఆగస్టు 06(నినాదం): సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకిద్దాం, క్యూబాకు అం డగా నిలుస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్ర బెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు.సిఐటియు ముద్రించిన క్యూబా సంఘీభావ కరపత్రాన్ని మం డల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అడుగడు గునా నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, క్యూబాను ఆర్థిక దిగ్బంధనంలోకి నెట్టిన అమెరికా సామ్రాజ్యవాదా నికి వ్యతిరేకంగా, క్యూబాకు సంఘీభావంగా ఆగ స్టు 2 నుండి 10 వరకు జరిగే సంఘీభావ కార్యక్ర మాల్లో జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగ, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆ గస్టు 7న క్యూబా ప్రజలకు సంఘీభావం నిధి అం దించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు 1 నుండి 10 వరకు జరిగే క్యాంపెయిన్ లో పెద్దపల్లి జిల్లాలోని కార్మిక వర్గం పాల్గొని,క్యూబా సంఘీభావనిధికి విరాళాలు అం దజే యాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాం డ్ర అంజయ్య, రైస్ మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రవీందర్, ఎల్ల య్య,సంజీమ్,శంకర్, రమేష్, మల్లేష్ , నరేష్, స్వా మి,రాజు,మొండియ్య, యాదగిరి, మహేందర్, రా జేశం, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్స్, ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

విద్య హక్కు కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం.

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం) : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం బకాయి పడిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలపై ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండలం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కార్యక్ర మం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాజినికాంత్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాజినికాంత్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు స్కాల ర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యలతో తీవ్రంగా బాధపడుతున్నారు. ప్రభుత్వం తరఫున నిధులు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలు, విద్యార్థుల వద్ద నుండి ఫీజు మొత్తాన్ని ముందుగా వసూలు చేస్తు న్నాయి. కళాశాలలకు ప్రభుత్వం చెల్లించ వలసిన బకాయి పడిన నిధులను చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యా లు విద్యార్థులను ఫీజులు ముందుగా చెల్లించండి రియంబర్స్మెంట్ రాగానే తిరిగి మీకు అందజేస్తామని విద్యార్థులకు నిబంధనలు విధించారు. ఇది పేద, మధ్య తరగతి విద్యార్థులపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. విద్యారంగానికి ప్రత్యేకంగా ఒక మంత్రి లేకపోవడం కూడా ఈ సమస్యలను మరింత బలపరిచింది. గిరిజన, దళిత, బీసీ గురుకులాల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలు, విద్యార్థులకు నాణ్యమైన భోజన, నివాస వసతులు లేవు. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు, హాస్టల్, స్కాలర్షిప్, ప్రాక్టికల్ సదుపాయాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యా రంగాన్ని ప్రాధాన్యతతో చూసి తక్షణం విద్యాశాఖ మంత్రిని నియమించాలని" డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మెద్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తిక్, ఉపాధ్యక్షుడు సుబ్బు పాల్గొన్నారు. ర్యాలీని కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి భగత్ మండల ఉపాధ్యక్షులు రెహాన్, సాయిచరణ్, మల్లికార్జున్ సంయుక్త కార్యదర్శిలు మణిదీప్, వాసిస్ కమిటీ సభ్యులు అర్షద్, ఫెరోజ్, నాగ చైతన్య తధితరులు నిర్వహించారు. అనేక మంది విద్యార్థులు, కార్యకర్తలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు.

సుష్మ స్వరాజ్ వర్ధంతి

చేవెళ్ల ఆగస్టు 06(నినాదం):భారతీయ సంప్రదాయానికి పర్యాయపదం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో కీలక పాత్ర పోషించి, తెలంగాణ చిన్నమ్మగా పేరు ప్రఖ్యాతలు పొందిన సుష్మా స్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో వర్ధంతి వేడుకలను చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయానికి ప్రతీక, గొప్ప న్యాయవాది మానవత వాది, రాజకీ యవేత్త తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మహా మనిషి అన్నారు.ఆమె ఆశ సిద్ధాంతాల కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్ శర్వలింగం మున్నూరు శ్రీకాంత ప్రవీణ్ రెడ్డి జయసింహా రెడ్డి పత్తి సత్యనారాయణ కరికే శ్రీనివాస్, అశోక్ చీర శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మంథని ఆగస్టు 6 (నినాదం): తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి, మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్త గా తెలంగాణ భావజాల వ్యాప్తికే తన జీవితాన్ని ధార బోసిన మహనీయుడు ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు మంథని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్ ఆధ్వర్యం లో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు ప్రతి పనిలో తోడుంటూ ముఖ్యంగా రైతుల కోసం ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో సలహాలు సూచనలు ఇస్తూ తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టులలో నీళ్లు నింపకుండా రైతుల పొలాలు ఎండుతున్న పట్టించుకో వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు, తగరం శంకర్ లాల్, వేల్పుల గట్టయ్య నాయకులు పుప్పాల తిరుపతి,గొబ్బూరి వంశీ,ఆసీఫ్ ఖాన్, జంజర్ల శేఖర్,అంబటి నర్సింగ్,పిల్లి సత్య నారాయణ, జక్కు శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై బిజెపి కపట ప్రేమ

-ముస్లింలు సాకుతో రిజర్వేషన్ అడ్డుకుంటుంది.

-42% బీసీల రిజర్వేషన్ అమలు కాంగ్రెస్తోనే సాధ్యం.

-ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న జ్యోతి భీమ్ భరత్.

చేవెళ్ల ఆగస్టు 06(నినాదం): బీసీలపై బీజేపీ కపట ప్రేమ చూపి స్తుందని, ముస్లింల సాకుతో రిజర్వేషన్ అడ్డుకుంటుందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ మండిప డ్డారు.టీపీసీసీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న 42% బీసీ రిజర్వేషన్లకై కాంగ్రెస్ పోరుబాట ధర్నా కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యలో హాజరైన రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుంటే, ముస్లింలను సాకుగా చూపి బీసీ బిల్లును బిజెపి అడ్డుకుంటుందని అన్నారు, బీసీల పట్ల బిజెపికి ప్రేమ,ఆదరణ లేవు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ధర్నా చేశారు .. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం అని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, జిల్లా నాయకులు ,నియోజక వర్గ ప్రెసిడెంట్ లు బ్లాక్ ప్రెసిడెంట్ లు మండల డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి.

ఐసిడిఎస్,సీడీపీఓ అధికారిని రేణుక

కుత్బుల్లాపూర్,ఆగస్టు 6 (నినాదం) తల్లిపాలు బిడ్డకు అమృ తం లాంటివని పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రు పలు అందించ డం శ్రేయస్కరమని కుత్బుల్లాపూర్ ఐసిడిఎస్,సీడీపీఓ అధికారిని రేణుక తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని న్యూ ఎల్బీనగర్ లోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలల్లో భాగంగా గర్భ వతులు,బాలింతల తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రేణుక మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని తల్లిపాలలో బిడ్డకు కావలసిన అన్ని రకాల పోషకాలు ఉంటాయన్నారు. శిశువు జన్మించిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు ఇవ్వడం ఎంతో అవసరమని, ముర్రుపాలలో బిడ్డకు కావలసిన వ్యాధి నిరోధక శక్తి, ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తాయి అని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అందించడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి రేణుక, అంగన్వాడీ సూపర్ వైజర్ వరలక్ష్మి, అంగన్వాడీ సెంటర్ల టీచర్స్,ఏఎన్ ఎం లు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

నాగర్ గూడలో ఘనంగా పోచమ్మ బోనాలు

చేవెళ్ల ఆగస్టు 06(నినాదం): పోచమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ విజేసేనా రెడ్డి శ్రీనివాస్ గౌడ్ గోపాల్ రెడ్డి వెంకటేష్ ఆకాంక్షించారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలో నాగర్ గూడలో పోచమ్మ దేవి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.నాగర్ గూడ చుట్టూ పక్కల ప్రాంతాల నుండి వందలాదిగా తరలి వచ్చారు.మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. మహిళలు ఉపవాసం ఉండి, తమ ఇళ్ళలో ప్రత్యేకంగా వండిన నైవేద్యాలను (బోనాలను) తలపై పెట్టుకొని, డప్పు చప్పుళ్ళు, నృత్యాల మధ్య ఊరేగింపుగా ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో,పాడి పంటలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకుంటారు. కార్యక్ర మంలో గోపాల్ రెడ్డి

గ్రామానికి కీడు సోకిందని ఊరు విడిచి వనంలోకి వెళ్లిన మర్రివానిపల్లి గ్రామ ప్రజలు

జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) : ఇల్లంతకుంట మండలంలోని మర్రివానిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు గ్రామానికి కీడు సోకిందని వనభోజనాలకు తరలి వెళ్లిన ఘటన ఇల్లంతకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో ఇటీవల వరుసగా ఒకరు మృతి చెందగానే దశదినకర్మలు పూర్తికాకుండానే మరొకరు మృతి చెందడంతో పాటు ఇలా ఐదుగురు చనిపోవడం వల్ల గ్రామానికి కీడు సోకిందని పురోహితులు గ్రామ పెద్దలు తెలపడంతో ఒకరోజు ఊరు విడిచి మన భోజనానికి వెళ్లాలని నిర్ణయించుకొని గ్రామస్తులు అందరు కూడా బుధవారం ఊరు ఖాళీ చేసి ఉదయాన్నే ఊరు బయటకు వెళ్లారు. గ్రామానికి సోకిన కీడు పోవాలంటే ఉదయం వేళనే ఇంటి నుండి బయటకు వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రావాలని అప్పటివరకు గ్రామంలో ఎవరు ఉండకుండా కల్లాపిలు చల్లకుండా ఉండాలని తెలపడంతో గ్రామంలోని ప్రజలందరూ బుధవారం తెల్లవారుజామునే ఊరును వదిలి చెట్ల కిందికి వెళ్లారు. అక్కడే వనభోజనాలను తయారుచేసుకొని కుటుంబ సభ్యులు అంతా కలిసి అక్కడే ఉండి సాయంత్రానికి గ్రామానికి తిరిగి వచ్చారు. పురాతన కాలం నుండి వస్తున్న ఆచారంలో భాగంగా తాము కూడా గ్రామానికి కీడు సోకిందని ఎడు గంటలకు వెళ్ళినట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

నిషేధిత భూములు రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు

రిజిస్ట్రేషన్, రెవిన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో ఆగస్టు 6 (నినాదం): నిషేధిత భూముల జాబితా భూములను రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూముల జాబితాను నవీకరించాలని, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, మునిసిపల్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి, నవీకరించిన సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారుల వద్ద నవీకరించిన నిషేధిత భూముల జాబితా ఉండాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశారు, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, రిజిస్ట్రేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కొత్తకొండలో బిజెపి మహా సంపర్క్ అభియాన్

కరపత్రం ఆవిష్కరించిన బిజెపి నాయకులు

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు

భీమదేవరపల్లి ఆగస్టు 6 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు. బుధ వారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా కొత్తకొండ ఎంపీటీసీ పరిధిలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో కరపత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులతో ఆలయ ప్రాంగణంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలను కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో మోసం చేస్తున్నాయని బిజెపి అధికారంలోకి రాగానే బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల కొమురయ్య మెట్టు అశోక్ రావు, నారాయణ, వేణు,సదానందం, రమేష్,రాజు,బూత్ కమిటీ అధ్యక్షులు కుమరస్వామి, మహేష్,సమ్మయ్య, అఖిల్,శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు తమ సమస్యలను పీడీఎస్‌యూ దృష్టికి తీసుకురావాలి

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : లక్షలాది రూపాయలు పెట్టి కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్స్ లో విద్యను అభ్యసిస్తూ ఉంటున్న విద్యార్థి విద్యార్థినులు తమ సమస్యలను పీడీఎస్ యూ దృష్టికి తీసుకురావాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు తెలిపారు. ఈ సంద ర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం విద్యార్థుల పక్షాన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నిరంతరం పోరాడుతుంద ని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. లక్షల రూపాయలు విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను బోధించాలని సూచించారు. అనుమతి లేని ప్రైవేట్ జూనియర్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పులు చేస్తున్న లెక్చరర్స్ ను గాని సిబ్బంది నీ గాని వెనకేసుకు వస్తే చూస్తూ ఊరుకోమని చట్టపరమైన చర్యల అమలు కోసం పోరాడుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, తెయూ నాయకులు గౌతం రాజ్,నగర నాయకులు దుర్గాప్రసాద్,విజయ్, ప్రశాంత్,బాలు, సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పింది

మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంది

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని పక్కదారి పట్టించి, ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానే కాదని, కామారెడ్డిబీసీ డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందని . మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటున్న కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండలం లక్ష్మాజీ పల్లి గ్రామంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా అసలైన ఉద్దేశ్యం బీసీల హక్కుల పరిరక్షణ కాదని. ముస్లింల రిజర్వేషన్లకోసమేన్నారు. బీసీల హక్కుల కంటే , ముస్లింల ప్రయోజనాలు రిజర్వేషన్ల అమలును కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కాంగ్రెస్ బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, కేవలం కపట ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. ముఖ్యంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ,ఇప్పుడు బీసీ బిల్లు పేరిట అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కట్టబెట్టాలని చూస్తుందని తెలిపారు. అసలు 42 శాతంలో బీసీలకు అందేది కేవలం 32 శాతం మాత్రమేన్నారు. కాంగ్రెస్ పార్టీ తామే ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ నుంచి మాట తప్పిందని, కేవలం మైనార్టీ ఓట్ల కోసం బీసీలను ఘోరంగా మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు. బీసీ సమాజం కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రహించిందని , అందుకే ఈ ధర్నాకు బీసీల మద్దతు లభించడం లేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ముమ్ముటికీ ముస్లిం డిక్లరేషన్ గా మారిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బిజెపి తప్పకుండా మద్దతిస్తుందన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీకి బీసీల గురించి ఏనాడూ ఆలోచన చేయలేదని , కేవలం బీసీల ను రాజకీయ అవసరాలకు వాడుకుందన్నారు.

50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? ఉమ్మడి ఏపీ, తెలంగాణాలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర కేబినెట్ లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో కాంగ్రెస్ సమాధానమివ్వాలనీ ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీసీలకు హక్కుల గురించి బిజెపికి నీతులు చెప్పాలనుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు .బీసీ రిజర్వేషన్ల అంశంతో కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుండి కాంగ్రెస్ తప్పుకోవాలని ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ కుటిల రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యేయని, అందుకే యూపీ, బెంగాల్, బీహార్ లో కనుమరుగైందని , త్వరలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కు కనుమరుగవడం తథ్యమన్నారు. దేశానికి తొలి బీసీ ప్రధానిని చేసిన ఘనత బీజేపీదేనని, ఇప్పటివరకు 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా, అనేక రాష్ట్రాల్లో బీసీ సీఎంలుగా నియమించిన ఘనత కూడా బీజేపీదేనని, అదే కాక, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని సాధించిపెట్టిందన్నారు. కాంగ్రెస్ కేంద్రంపై బురద చల్లడానికి పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రధానంగాతెలంగాణలో హిందువులను మైనారిటీలుగా మార్చడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తుందని , . పక్కా పథకంతో తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా మార్చాలన్న కుట్రకు కాంగ్రెస్ పథకాన్ని రూపొందించిందన్నారు. 100 శాతం ముస్లింలకు రిజర్వేషన్లను అమలు చేసి, హిందువులను వెనుకబెట్టాలన్నది కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా అర్థమవుతుందని, . ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. దుష్ట కాంగ్రెస్‌కి తగిన బుద్ధి త్వరలోనే వస్తుందని , బీసీ రిజర్వేషన్ల నెపం కేంద్రంపై మోపి తప్పించుకునే ప్రయత్నాన్ని బీసీ సామాజిక వర్గాలు ఒప్పుకునే పరిస్థితిలో లేవన్నారు.ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, తుమ్మ శోభన్ బాబు, ఆరెల్లి శ్రీనివాస్, అంతం ఎల్లారెడ్డి, రత్నాకర్, రాంబాబు, లింగారెడ్డి,తడిగోప్పుల రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

నేలకొరిగిన ఎర్ర కామ్రేడ్ ధ్రువతార అయోధ్య చారి

తీవ్ర సంతాపంలో కమ్యూనిస్టు పార్టీ

పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి

మణుగూరు ఆగస్టు 6 (నినాదం న్యూస్): పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి కమ్యూనిస్టు పార్టీ నాలుగు దశాబ్దాల కాలం పాటు విశేష సేవలు అందించి పేదల ఆశాజ్యోతి గా నిలిచిన బొల్లోజు అయోధ్య చారి సూర్యాపేట వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో నేలకొరిగారు. సమాచారం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ నేతలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆకస్మికంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన అయోధ్య చారి విషయం తెలుసుకున్న మణుగూరు మండలంలో విషాదఛాయలు అమ్ములు కున్నాయి. పేదల పెన్నిధిగా ఆశాజ్యోతి గా తలలో నేల కగ నాలుగు దశాబ్దాలు పాటు కమ్యూనిస్టు పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ విశేష సేవలు అందించారు. రాష్ట్రస్థాయిలో కమ్యూనిస్టు పార్టీలో మూల స్తంభంగా ఒకరైన అయోధ్య చారి సేవలు యావత్ కమ్యూనిస్టు పార్టీ భూమి ఆకాశం ఉన్నంతవరకు మర్చిపోలేని సంఘటన. అయోధ్య చారి నల్గొండ జిల్లాలో సూర్యపేట పరిసర ప్రాంతాల్లో జన్మించి, 70 సంవత్సరాల క్రితమే మణుగూరు మండలం రామాంజరం ప్రాంతంలో వారు పూర్వీకులు స్థిరపడ్డారు. అప్పటినుంచి అయిదు దశాబ్దల కాలపాటు కమ్యూనిస్టు పార్టీలో అనేక ఒడిదుడు కులు కష్టాలు బాధలు ఇబ్బందులను ఎదుర్కొని పార్టీలో అగ్రనేతగా నిలిచిపోయారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి కమిటీ వరకు అంచలంచెలుగా ఎదిగిన అయోధ్య చారి సేవలు కమ్యూనిస్టు పార్టీకి ఎన్నటికీ మర్చిపోలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల జడ్పీ వైస్ చైర్మన్ గా కూడా విధులు నిర్వహించి తనదైన శైలిలో పేదలఅభివృద్ధి కోసం పాటుపడ్డారు. అయోధ్య చారి లేరు అనే విషయాన్ని మణుగూరు మండలంలో యావత్తు ప్రజానీకం జీర్ణించుకో లేకపోతున్నారు. పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి పాలకవర్గాన్ని ముచ్చెమటలు పట్టించిన కామ్రేడ్ అయోధ్య చారి మృతి ఈ ప్రాంత వాసులకి రుచించడం లేదు. అనేక భూ పోరాటాలు పేదల తరఫున పాలకవర్గాలపై వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి అనేకసార్లు జైలు జీవితాలు గడించిన నేతే అయోధ్య చారి. తనని నమ్ముకున్న వారికి ఎప్పుడూ తలలో నేలకగా ఉంటూ వారిని కాపాడుకునే గుణం అయోధ్య చారి ది. ఆయన మృతిచెందిన ఆయన సేవలు భూమి ఆకాశం ఉన్నంతసేపు వారి సేవలు ఎప్పుడూ నిలిచిపోతూ ఉంటాయి. ఆయన మృతదేహం కోసం యావత్ మణుగూరు వందలాది మున్నేరుగా వినిపిస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం

విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం

దమ్మపేట, ఆగష్టు 6(నినాదం): మండల పరిధిలోని ముష్టిబండ గ్రామం వాటర్ ట్యాంక్ రోడ్డులో గల విద్యుత్ తీగలు అత్యంత ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్నాయి. చిన్నపాటి గాలివానలకు ఏ క్షణం ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆ ప్రాంత వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం గాలి వానలకు కరెంటు తీగలు బాగా కిందకు ఉండటంతో ప్రతిక్షణం ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇతర వాహనాల సైతం ఈ రోడ్డుకు రావాలంటే భయపడుతున్నారని, వ్యవసాయానికి సంబంధించిన సామాగ్రి అలాగే ఇంటికి కావాల్సిన ఇతర వస్తువులను తీసుకురావాలన్నా వాహనదారులు ఈ రోడ్డుకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంటు తీగలను సరి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కొప్పులను విమర్శించే స్థాయి అడ్లురికి లేదు

సస్యశ్యామలమైన భూములను ఎడారిగా మార్చారు

రేషన్ కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ

పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు06(నినాదం) : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను విమర్శించే స్థాయి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. బుధవారం జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఆరు పర్యాయాలు కొప్పుల ఈశ్వర్ గెలుపొంది ప్రజల మన్ననలు పొందారని అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సారాద్యంలో కన్నెపల్లి పంప్ హౌస్ ను సందర్శించా మని,సందర్శన అనంతరం ఎందుకు మోటార్లు స్టార్ట్ చేయలేదని అడిగితే కాంగ్రెస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ పై, మంత్రులపై విమర్శలకు, దిగుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం కూడా నీళ్లు, నిధుల కోసమే జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా చెక్ డ్యాములు నిర్మించడం జరిగిందని, మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ప్రాజెక్టుల ద్వారానే ఎస్సారెస్పీలో నిండుకుండల నీళ్లు ఉండేవని అన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మంత్రి పదవిలో ఉన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గోదావరి స్వరూ పం కోసం మాట్లాడితే బాగుండేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో వైయస్సార్ తర్వాత రైతు అనే నాయకుడే లేడని వ్యవసాయం గురించి పంటల గురించి అవగాహన వారికి లేదని ఎద్దేవా చేశారు.మంథని నియోజకవర్గంలో బొక్కల వాగుపై చెక్ డ్యాము లు నిర్మించి నీటి వసతులు కల్పించిన ఘనత బీఆర్ఎస్ కు దక్కుతుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కడితేనే భూములన్ని సస్యశ్యామలమయ్యాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలని కోరే కాంగ్రెస్ నాయకులు వంగిన ప్రాజెక్ట్ పోలును సరి చేయించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పాలని హితవు పలికారు.ఎక్కడ సమావేశం పెట్టిన రేషన్ కార్డులు సంఘవి ఎంత తప్ప మరొకటి మాట్లాడడం లేదని వారు ఎద్దేవా చేశారు.ఎన్నికల కు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు.ఎంపీ ఎన్నికల్లో ఇంటి పత్రాలు ఇచ్చి ఇప్పటివరకు లబ్ధిదారుల ఇండ్లపై పర్యవేక్షణ లేదన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం 70 నుంచి 80 వేల కోట్లు రైతు బంధు పేరుతో వ్యవసాయాన్ని ప్రోత్సహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అరకోరా వర్షాలకు వేసిన నాట్లు ఎండిపోయి మరోసారి నాట్లు వేయాల్సి వచ్చిందని అన్నారు. బ్యారేజ్ లను పునర్నిర్మాణం చేసి రైతన్న ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు జయశంకర్ సార్ చేసిన సేవలు మరో లేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్,సీనియర్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, గంట రాములు యాదవ్,ఉప్పు రాజ్ కుమార్,బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు,నారాయణదాసు మారుతి, రామగుండం పట్టణ అధ్య క్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,పెంచాల శ్రీధర్, పూదరి చంద్ర శేఖర్,వెన్న రవీందర్,పల్లె మధు, కుక్క మనోజ్,కమటం శ్రీధర్, ముత్యం లక్ష్మణ్ గౌడ్,మేకల కొమరయ్య,ఇరూగురాళ్ల శ్రావణ్, కర్రెవుల రామరాజు,బండి ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘానికి రూ.5 లక్షల ప్రోసిడింగ్ అందజేత

మల్యాల ,ఆగస్టు 6(నినాదం): మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం అభివృద్ధి పనుల కొరకై కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా రూ 5 లక్షలు మంజూరి చేయగా ప్రొసీడింగ్ పత్రాన్ని స్థానిక బిజెపి నాయకులు బుధవారం సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బోట్ల ప్రసాద్, సంఘం అధ్యక్షుడు మూదాం మల్లేశం, బైరి విజయ్ ,నల్ల జీవన్ రెడ్డి ,గుండెటి గంగారం, భూమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

నేరేడుచర్ల ఆగష్టు 06(నినాదం) : స్థానిక నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విజిటింగ్ కి వచ్చిన డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ కి హాస్పిటల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని బుధవారం వినతి పత్రం అందించిన బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్.అనంతరం వారు మాట్లాడుతూ...హాస్పిటల్ లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని,ఎన్ ఎస్ బాటిల్ లాంటి చిన్న చిన్న మందులని అందుబాటులో ఉంచాలని దవాఖానలో లేని పరికరాలను వెంటనే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.గతంలో ఈ దవాఖానలో 80 శాతం సాధారణ ప్రసవాలు జరిగితే,నేడు ప్రసవాల సంఖ్య తగ్గిందన్నారు.మందులు ప్రైవేట్‌లో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని డైరెక్ట్ గా అధికారులే స్టాక్ లేదు ఏది కావాలన్నా బయటనుండి తెచ్చుకోవాలి అని రోగులతో అనడం చాలా బాధాకరం అని,అటువంటి సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకోవాలి అని డిఎంహెచ్ఓ ని కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎస్ కే హుస్సేన్,సారెడ్డి సుబ్బారెడ్డి,షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.